ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
గురువారం 10-07-2025 పేజీలు : 11




## నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన యోధుడు బిక్షపతి

- సంస్మరణ సభలో ఘన నివాళి

- సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య

మరిపెడ,జులై09(ప్రజాజ్యోతి): నమ్మిన సిద్ధాంతం కోసం గ్రామంలో కడవరకు పోరాడిన యోధుడు అమరజీవి కామ్రేడ్ లింగంపల్లి బిక్షపతి అన్నారు.మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఓ ఫంక్షన్ హాల్ లో సంస్మరణ సభ జరిగింది.ఈ సందర్భంగా బిక్షపతి చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అధ్యక్షత వహించగా సిపిఐ (ఎం) రాష్ట్ర నాయకులు జి నాగయ్య,జి రాములు,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

మిగతా 5లో...



## 'సర్దుబాటు'కు కసరత్తు..



- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయింపు
- కలెక్టర్ ఆమోదంతో బదిలీలు.. ఈనెల 15లోపు ప్రక్రియ పూర్తి
- జిల్లాలో 489 పాఠశాలలు.. 2,073 మంది ఉపాధ్యాయులు

**వరంగల్ :**

**సర్కారు బడుల్లో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో ఉండి.. సరిపడా ఉపాధ్యాయులు లేనిచోట ఇతర పాఠశాల నుంచి సర్దుబాటు చేసే ప్రక్రియకు కసరత్తు ప్రారంభించారు. ఇందుకు అనుగుణంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలు క్షేత్రస్థాయిలో సేకరిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే ప్రభుత్వం సర్దుబాటు పూర్తిచేసే విధంగా ఆదేశాలు ఇచ్చింది. ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యతిరేకత రావడంతో సర్దుబాటును వాయిదా వేసింది.**

విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అవుతున్న క్రమంలో తాజాగా ఈనెల 15లోగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ పూర్తిచేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. రెండు మూడు రోజుల్లోనే కలెక్టర్ ఆమోదంతో బదిలీల ప్రక్రియ పూర్తికానుంది. జిల్లాలో 489 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 337 ప్రాథమిక పాఠశాలలు, 38 ప్రాథమికోన్నత పాఠశాలలు, 114 ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. పాఠశాలల్లో 2073మంది ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 750 మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 167మంది, ఉన్నత పాఠశాలల్లో 1156మంది ఉపాధ్యాయులు ఉన్నారు. 31536 మంది విద్యార్థులు చదువుతున్నారు. జిల్లాలో 167 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం ఉన్న విద్యార్థులకు అనుగుణంగా టీచర్లను సర్దుబాటు చేయనున్నారు. తాత్కాలిక సర్దుబాటుపై ఉపాధ్యాయులను ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు బదిలీ ప్రక్రియ చేపట్టనున్నారు. గత సంవత్సరం 140 మంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. తాజాగా వివరాలు సేకరిస్తున్నారు. దానికి అనుగుణంగా ఈసారి 200 మంది ఉపాధ్యాయులు సర్దుబాటు కానున్నట్లు భావిస్తున్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉన్న ప్రాథమిక పాఠశాలలో 1-10 మంది విద్యార్థులు ఉంటే ఒక ఉపాధ్యాయుడు, 11-60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 121-150 మంది విద్యార్థులకు ఐదుగురు ఉపాధ్యాయులు, 151-200 మంది విద్యార్థులకు ఆరుగురు ఉపాధ్యా యులు, 200 మంది విద్యార్థులు దాటిన పాఠశాలలో ప్రతి 40 మందికి ఒక ఉపాధ్యా యుడిని కేటాయిస్తారు. 6 నుంచి 8వ తరగతి వరకు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో 1-20 విద్యార్థులకు ఒక లాంగ్వేజ్ ఉపాధ్యాయుడు, ఒక నాన్‌లాంగ్వేజ్ ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేస్తారు.


7 లో..

### ఎరువులు,పురుగు మందుల షాపుల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

-వ్యవసాయ అధికారి రాంజీ

**బయ్యారం,జులై 9. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంజీ, తాహశీల్దార్ నాగ రాజు,ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం పలు ఎరువులు పురుగుమందుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.



## మా లీడర్ నీ వ్యక్తిగతంగా దూషిస్తే ఖబర్దార్

-బిఆర్ఎస్ నాయకులకు వార్నింగ్ ఇచ్చిన భూక్యా ప్రవీణ్ నాయక్

**బయ్యారం,జులై 9. ప్రజా జ్యోతి:** పాలనాపరంగా ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీని విమర్శించడంలో తప్పు లేదని వ్యక్తిగత దూషణలతో నిత్యం వాట్సాప్ లలో చెక్కర్లు కొడుతూ మా నాయకుడి మనోభావాలను దెబ్బతీస్తే ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్,రాము నాయక్,సుధాకర్‌నాయక్, రవినాయక్ హెచ్చరించారు.

మిగతా 2లో...

# కార్మికుల సార్వత్రిక సమ్మె విజయవంతం

**- కార్పొరేట్ శక్తుల లాభాల కోసం కార్మికుల శ్రమ దోపిడి సి.పి.ఎం**

**వెంకటాపురం జులై 09 (ప్రజాజ్యోతి) :** దేశవ్యాప్తంగా



ర్మిక,కర్షక,వ్యవసాయ ,సామజిక,ప్రజా సంఘాల సార్వత్రిక సమ్మెలో భాగంగా,బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల చారి అద్యక్షతన జరిగిన సమ్మెలో సిపిఎం పార్టీ ములుగు జిల్లా నాయకులు బీరెడ్డి సాంబశివ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..దేశంలో వ్యవసాయ కార్మికుల,గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు,వ్యవసాయ రంగంలో ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తోందన్నారు.కొవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు,కార్మిక కోడ్‌లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవన్నారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరించడం సిగ్గుచేటన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ కార్మికుల వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మిక,కర్షకులకు అన్యాయం చేస్తుందన్నారు.హక్కులను కాలరాస్తు కార్మికులను దోపిడీ చేస్తు వారి శ్రమను దోసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని,వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.భవిష్యత్ లో ఉద్యమాలు చేసి కార్మికుల హక్కులను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల జిల్లా నాయకులు కుమ్మరి శ్రీను,మండల నాయకులు వాసు,సిఐటియు నాయకురాలురమణ,సడాలు,రత్నకుమారి,ప్రేమకుమారి,శ్రీను,తదితరులు పాల్గోన్నారు.

# 77వ ఆవిర్భావ దినోత్సవం

**చిట్యాల( ప్రజా జ్యోతి) జూలై 9:** మండల కేంద్రంలో బుధవారం అఖిల భారతీయ విద్యార్థి



పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని టౌన్ అధ్యక్షుడు బుర్ర అభిజ్ఞ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఏబీవీపీ జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని 1949లో నలుగురి విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ నేడు అన్ని యూనివర్సిటీలలో కళాశాలలో అత్యధికంగా సభ్యత్వం నమోదు చేసుకున్న ఏబీవీపీ దేశం కోసం ధర్మం కోసం పనిచేసే విద్యార్థి సంఘం జాతీయ భావాలను కలిగినటువంటి విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య.**

**రాయపర్తి, జులై 9 ప్రజా జ్యోతి:**

నేరాల నియంత్రణపై దృష్టి సారించాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో వర్ధన్నపేట డివిజన్ పరిధిలోని ఎస్ఐ ,సి ఐ లతో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏసిపి నర్సయ్య మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా పెట్టాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలని కోరారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు,పాలకుర్తి సీఐ జానకి రామ్ రెడ్డి,రాయపర్తి ఎస్ ఐ రాజేందర్,వర్ధన్నపేట ఎస్ఐ చందర్,జఫర్ ఘడ్ ఎస్ఐ రాంచరణ్,పాలకుర్తి ఎస్ఐ పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మా లీడర్ నీ వ్యక్తిగతంగా దూషిస్తే ఖబర్దార్

**-బిఆర్ఎస్ నాయకులకు వార్నింగ్ ఇచ్చిన భూక్యా ప్రవీణ్ నాయక్**

**బయ్యారం,జులై 9. ప్రజా జ్యోతి:**



పాలనాపరంగా ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీని విమర్శించడంలో తప్పు లేదని వ్యక్తిగత దూషణలతో నిత్యం వాట్సాప్ లలో చెక్కర్లు కొడుతూ మా నాయకుడి మనోభావాలను దెబ్బతీస్తే ఖబర్దార్ అంటూ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్,రాము నాయక్,సుధాకర్‌నాయక్,రవినాయక్ హెచ్చరించారు.బుధవారం కోదండరామ ఫంక్షన్ హాలులో కాంగ్రెస్ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నన్ని రోజులు సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం చెరువుకు నీరు తీసుకువచ్చేందుకు ఏమి చేశారని నీ డిపిఆర్ ఎక్కడ పెట్టావని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ను ప్రశ్నించారు.సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి బయ్యారం మండల అభివృద్ధికి సుమారుగా 30 కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అభివృద్ధిలో నడిపిస్తున్నారని తెలిపారు.దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకువచ్చేందుకు స్థానిక ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ముఖ్యమంత్రిని ఇతర ముఖ్య శాకల మంత్రులను కలుస్తూ వినతి పత్రాలు ఇస్తున్నామని,రాబోయే రోజుల్లో బయ్యారం చెరువుకు దుమ్ముగూడెం ప్రాజెక్టు ద్వారా నీటిని తరలించేందుకు కృషి చేస్తున్నామని, రైతులకు రెండు పంటలు నీరు అందించడమే కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యం అని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు అవాకులు చవాకులు పేలితే ఇకనుండి సహించేది లేదని మీరు పద్ధతి మార్చుకొని మెలగాలని లేనియెడల తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బోడ రమేష్, ఉపేందర్,ఇతర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

**కొత్తగూడ జులై 9 ప్రజాజ్యోతి :**



కొత్తగూడ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అడవి తల్లి ముద్దుబిడ్డ ఆదివాసుల ఆడబిడ్డ సీతక్క.. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారీ కేకలు కట్ చేసి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ.సీతక్క ఆనాడు ఉద్యమంలో ఉన్న ..పార్టీ అధికారం లో ఉన్న లేకున్నా బడుగు బలహీన అణగారిన వర్గాల ప్రజలకు సంక్షేమ కోసమే పరితపించి పనిచేస్తున్న గొప్ప నాయకురాలు .. కరోనా మహమ్మారి వైరస్ ప్రపంచ దేశాల్లో ప్రాణాలు తీస్తుంటే ఒక ములుగు నియోజకవర్గంలో ఆనాటి ఎమ్మెల్యే సీతక్క ప్రాణాల సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిత్యవసర వస్తువులు సరుకులు మెడిసిన్ కిట్లు పంపిణీ చేశారు... ప్రజలకు ధైర్యంగా ఉండమని భరోసా ఇచ్చారు అక్క అని పిలుస్తే చాలు ఆప్యాయంగా మాట్లాడుతుంది అండగా ఉంటుంది భగవంతుని అనుగ్రహం తో ..నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా.. కోరుకుంటూ... సమ్మక్క సారక్క మన సీతక్క అని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి. సుంకరబోయిన మొగలి బ్లాక్ కాంగ్రెస్ మండల అద్యక్షులు .లావణ్య వెంకన్న జిల్లా నాయకులు. బానోత్ విజయ రూప్సింగ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి.బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి.పులుసం పుష్పలత శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి.కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ.ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి .బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్.హలవత్ సాలుకే సురేష్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ. బుర్కా పుష్పలత నరేందర్ ఎక్స్ ఎంపిటిసి కొత్తగూడ 2.వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు.బోడ ఈరియా నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు.బోయినేని ప్రశాంత్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు.నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు. వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు.కాయితోజు ఉపేంద్ర చారి బ్లాక్ ప్రధాన కార్యదర్శి. చొప్పరి కుమార్, అనిల్ సాయి, బీరెల్లి సతీష్. మెకానిక్ కృష్ణ. సారంగపాణి , వెంకన్న దేవర శ్యాంసుందర్,సిరిగిరి సురేష్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్, సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి**

**చెన్నారావుపేట జూలై9( ప్రజా జ్యోతి):**




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్, సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో సిఐటియు, ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సార్వత్రిక సమ్మెకు సిపిఎం,సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతూ సందర్భంగా ఈ కార్యక్రమంలో పరికి మధుకర్,అనంతరెడ్డి పాల్గొని మాట్లాడారు బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశ ప్రజల సొమ్మును బడ కార్పొరేట్ సంస్థలకు అప్పచెబుతున్నారని వారు మండిపడ్డారు, కార్మిక హక్కులను కాలరాయడం కోసం నూతన చట్టాలను తీసుకొస్తుందని వారు అన్నారు, ఇకనైనా కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు వాడుకోవాలని, లేకుంటే ప్రజలు కార్మికులు తగిన గుణపాఠం చెప్తారని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎర్రబోయిన సాంబయ్య, గర్నపల్లి రాజు, అరిగెల రాజు, దూర బోయిన పణి, బాపట్ల వీరస్వామి, పులి రవీందర్, గట్టు కుమారస్వామి, సూరబోయిన మల్లయ్య, నవీన్ల బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మేడపల్లి(రాంపూర్) ముస్తాబైన శ్రీ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం

**- భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రాజరాజేశ్వరస్వామి కృప కటాక్షాలు పొందగలరు**

**- శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ శివ సాంబరాజు గురూజీ**

**వరంగల్,జూలై09(ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండలంలోని మేడపల్లి(రాంపూర్)లో శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిష్ట చేయబడిన శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ట్రస్ట్ చైర్మన్ శివ సాంబరాజు గురూజీ అన్నారు.ఈ సందర్భంగా గురూజీ మాట్లాడుతూ..ఎంతో మహిమ కలిగిన బ్రహ్మ సూత్రం గల శివాలయంలో స్వామి వారికి అభిషేకం,మహాకళిశాభిషేకం,రుద్ర హెూమం,గణపతి హెూమం,లక్ష్మి హెూమం,జరుగుతాయని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ రాజరాజేశ్వర స్వామి కృపకటాక్షాలు పొందగలరని తెలిపారు.

# కార్మికచట్టం ప్రజా వ్యతిరేక విధానాలను రద్దు పరచాలి

**కొత్తగూడ జూలై 9(ప్రజాజ్యోతి):** ఈరోజు దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమైక్య, ఐఎఫ్టియు, అంగన్వాడి, ఆశ వర్కర్స్, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ సంఘం , అఖిల భారత రైతు సంఘం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏఐఎఫ్టియు, టి యు సి ఐ, టిఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించి కొత్తగూడ అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో చేసి తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ వర్కర్స్ సంఘం ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న అధ్యక్షతన గ్రూప్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఇ శ్రీశైలం, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు, ఏఐఎఫ్టియు, సిపిఐ ఎంఎల్, బుర్ర ఆనంద్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, టి యు సి ఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులుపూనెం ప్రభాకర్ లు పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేసే లేబర్ కోర్సును ప్రతిఘటించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీమ్స్ వర్కర్ల క్రమబద్ధీకరణ కోసం ఉద్యమించాలని, కనీస వేతనం నెలకు 26,000 ఇచ్చి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాన్ని వెంటనే ఆపాలని, 8 గంటల పని దినాన్ని పరిరక్షించుకోవాలని, అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత పిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు



కనీస మద్దతు ధర చట్టం చేయాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించి, దేశవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న, మోటర్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు భూక్యారామ్ సింగ్, పి వై యల్ మండల కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, అంగన్వాడి టీచర్, ఆయలు, సోమలక్ష్మి, సరిత, లక్ష్మి, తిరుపతమ్మ, శ్రీలత, యాకమ్మ, లక్ష్మి, సరోజన, వెంకటమ్మ, కొత్తగూడసర్కిల్ నుండి సమ్మక్క, స్వప్న, రేవతి, బుచ్చమ్మ, జయసుధ, రాధా, ఎం శ్రీలత, కే నాగమణి, కే విజయ, నీలమ్మ, శ్రీకాళ , కల్తి రమణయ్య, మల్లేష్, పూనం రవికుమార్, హైమద్ పాషా టిఆర్ఎస్ కొత్తగూడ మండల అధికార ప్రతినిధి భానోత్ నెహ్రూ , రవి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సార్వత్రిక సమ్మె విజయవంతం

**- కార్పొరేట్ శక్తుల లాభాల కోసం కార్మికుల శ్రమ దోపిడి సి.పి.ఎం**

**వెంకటాపురం జూలై 09 (ప్రజాజ్యోతి) :** దేశవ్యాప్తంగా కార్మిక,కర్షక,వ్యవసాయ,సామజిక,ప్రజా సంఘాల సార్వత్రిక సమ్మెలో భాగంగా,బుధవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు సిఐటీయూ మండల కార్యదర్శి కట్ల చారి అద్యక్షతన జరిగిన సమ్మెలో సిపిఎం పార్టీ ములుగు జిల్లా నాయకులు బీరెడ్డి సాంబశివ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..దేశంలో వ్యవసాయ కార్మికుల,గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు,వ్యవసాయ రంగంలో ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తోందన్నారు.కొవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు,కార్మిక కోడ్లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవన్నారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం ఆచరించడం సిగ్గుచేటన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ కార్మికుల వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చికార్మిక,కర్షకులకుఅన్యాయం చేస్తుందన్నారు.హక్కులను కాలరాస్తు కార్మికులను దోపిడీ చేస్తు వారి శ్రమను దోసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని,వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.భవిష్యత్ లో ఉద్యమాలు చేసి కార్మికుల హక్కులను కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల జిల్లా నాయకులు కుమ్మరి శ్రీను,మండల నాయకులు వాసు,సిఐటియు నాయకురాలురమణ,సడాలు,రత్నకుమారి,ప్రేమకుమారి,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూలై 9:** లేబర్కోడ్లను రద్దు చేయాలని మెడికల్ అండ్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్కూరి నరేందర్ అన్నారు. దేశవ్యాప్త వామపక్షాల సమ్మె పిలుపు మేరకు కొత్తగా తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్లను రద్దుచేసి అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులందరికీ పర్మనెంట్ చేయాలని బుధవారం సామాజిక



ఆరోగ్య కేంద్ర కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సిబ్బంది ఆల్ రికగ్నైజ్ యూనియన్ సమ్మెకుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కిషోర్ సిబ్బంది రమణా స్వామి రఘు సంధ్యా శ్రీకాంత్ మహేందర్ కళ్యాణ్ రాజేష్ కుమార్ బిక్షపతి శంకర్ శేష్ కుమార్ శారద కోమల తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మహిళ ఎంపిక

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జూలై 9:** మండలంలోని చల్లగరిగ గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంఘాల సంబరాలు జరుపుకున్నా. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ కే పి సిసి రమణ దేవి పాల్గొని సింధు, సంత పూరి భాగ్య



లను ఎంపిక చేసి ఏందిరా మహిళ సంబరాలలో భాగంగా ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 సంవత్సరాలు నిండిన మహిళలతో పాటు 15 నుండి 18 సంవత్సరాల లోపు వారిని కూడా సంఘంలోకి అనుమతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామైక్య సంఘం ప్రతినిధులు తో పాటు వివో ఏ తడక శ్వేతా మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేట పిఎస్లో సమాచారం అడిగితే తప్పుదోవ పట్టిస్తున్నారు

**డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ పూర్తి సమాచారం క్రమశిక్షణ చర్యలు కోరిన కాట కుమారస్వామి**



**చెన్నారావుపేట జూలై9( ప్రజా జ్యోతి):** వరంగల్ కమిషనర్ వద్ద సెక్షన్ 6(3) అనుసరించి బదలాయింపు ద్వారా 9/06/2025 నాడు చెన్నారావుపేట పిఎస్ లో 13/04/2025 ఒక మహిళ వేసిన పిటిషన్ పై ఎఫ్ ఐ ఆర్ కాఫీ కేసు వివరణ కేసు అయిందని చెప్పడంతో ఏ కేసులు విధించారు ప్రైవేట్ కంప్లైంట్ కోసం అడగ కేసు అయింది.ఆ కేసు తాలూక వివరాలు ఎన్నిసార్లు అడిగినా చెప్పకపోవడంతో అనుమానంతో సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం కోసం దరఖాస్తు చేయగా కమిషనర్ ఆఫ్ పోలీస్ పూర్తి సమాచారం ఇవ్వాల్సిందే అని మెమో 1/7/2025 పంపగా 30 రోజులు దాటిన ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో సెక్షన్ 19(1) అనుసరించి డిజిపి కి దరఖాస్తు చేయగా 21/6/2025 నాకు మెమో ద్వారా వరంగల్ కమిషనర్ కి పూర్తి సమాచారం అందివ్వాల్సిందిగా మేము రాండమ్ పంపించాగా 9/10/2025 నాడు చెన్నారావుపేట పిఎస్ నుండి లేఖ ద్వారా 8(%ఁ)శీట ఝీ% బహిర్గత చట్టం మరియు కోర్టు పరిధిలో ఉన్నది థర్డ్ పార్టీకి చెందినవారు కనుక సమాచారం ఇవ్వడం జరగదు ఒకవేళ మీకు పూర్తి సమాచారం కావాలి అనుకుంటే కోర్టును ఆశ్రయించి తీసుకోగలరు అని తెలపడం జరిగింది. ఒకవేళ థర్డ్ పార్టీ అని తెలిస్తే డిజిపి వెంటనే తన మెమోలో మీకు వర్తించదు మీరు థర్డ్ పార్టీ అని లేఖలో పూర్తి వివరణ లేదు వరంగల్ కమిషనర్ థర్డ్ పార్టీ మీకు ఇవ్వకూడదు ఇది వ్యక్తి స్వేచ్ఛ ప్రైవేటీకరణ అని వివరణ లేదు అసలు సెక్షన్ 8(%ఁ%) ప్రకారం దానికి అర్థం కొన్ని కారణాల సమాచారాన్ని బహిర్గతం చేయకుండా మినహాయింపును అందిస్తుంది ఈ విషయం ప్రకారం పబ్లిక్ అథారిటీ వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయవలసిన అవసరం లేదు అది ప్రజల కార్యకలాపాలకు లేదా భంగం కలిగించే విషయం అని అర్థం. ఇప్పుడున్న బి ఎన్ ఎస్ చట్ట ప్రకారం జీరో ఎఫైర్ కాఫీ పై ఆన్లైన్ కాఫీ పై ఒక మహిళ ఇచ్చిన పిడిషనర్ పై ఏదు చట్టాలు సవరణ చేస్తూ మహిళలకు న్యాయం జరిగే విధంగా ఐపీసీ సెక్షన్ నుండిసెక్షన్ సవరణ చేసింది ఒకసారి కోర్టులో కేసు అయిన తర్వాత ఎఫ్ ఐ ఆర్ కి స్థానిక వివరాలు పబ్లిక్ డోమాండ్లో పెట్టవచ్చు ప్రజా ప్రయోజనాల వాజ్యం అక్రమ కేసులపై శిక్ష మినాయింపుపై భారత రాజ్యాంగంలో సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారాన్ని తెలుసుకొని ఎన్నో కేసులను సాక్షాదారులతో నిర్ధారణ చేసిన విషయాన్ని మరోసారి గుర్తుంచుకోవాల్సిన విషయం.దరఖాస్తులు ప్రజా ప్రయోజనాల వాజ్యం అని ఎప్పుడైతే మెన్షన్ చేస్తారో అప్పుడు ఆ వ్యక్తికి పూర్తి సమాచారాన్ని అందివ్వాలని రాజ్యాంగంలో ఉంది.గౌరవ కోర్టులో ఉన్న కేసు అందుకే సంబంధ విషయాలు ఇవ్వడం జరగదు అన్నారు. ఈ కోర్టు యాప్ ద్వారా మరియు కోర్టులో పూర్తి వివరాలు తెలుసుకోవడం కోసం సమాచార రక్షణ కమిటీ అడ్వకేట్ సహాయంతో 13/4/2025 నుండి ఈరోజు వరకు కోరిన సమాచారం సంబంధించిన కేసు నమోదు కాలేదు ఇది సాక్ష్యంగా చూపుతూ ఈ విషయాన్ని డీజీపీ కి గుర్తు చేస్తూ తప్పుదోవ పట్టిన అభియోగం తెలుపుతు లేక ధార దరఖాస్తు చేయడమైనది అని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి తెలిపారు.

# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కు తెలంగాణ ఆర్ఎంపి పీఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యల పైన వినతి పత్రం అందజేత

**టేకుమట్ల జులై 09 ప్రజాజ్యోతి న్యూస్:** భూపాలపల్లిజిల్లా ఆర్ఎంపి%ఌ%పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్యాంప్ ఆఫీసులో గ్రామీణ ఆర్.ఎం.పి వైద్యుల పైన జరుగుతున్న డిఎం%ఌ%హెచ్ఓ మరియు తెలంగాణ మెడికల్ కౌన్సిల్,తెలంగాణ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా ప్రథమ చికిత్స కేంద్రాల పైన దాడులు చేస్తూ భయభ్రాంతులకుగురి చేస్తున్నటువంటి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది దీనిపైన స్పందించిన ఎమ్మెల్యే సంబంధితఅధికారులతో మాట్లాడిఅట్టి దాడులనునివారించవలసిందిగా కోరడం జరిగినది అదేవిధంగా ఆర్ఎంపి%ఌ% పిఎంపీల గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్ఎంపి సమస్యల పైన లోతుగా విశ్లేషణ చేసి అన్ని విధాల ప్రభుత్వం మీకు అండదండలుగా ఉంటుందని, ఆగిపోయిన శిక్షణ తరగతులు పూర్తి చేసి మీకు తగు న్యాయం చేస్తామని అన్నారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ కోసం అతి త్వరలో భూమి పూజ కార్యక్రమం



చేసి నిర్మాణం కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మాట ఇవ్వడం జరిగినది అని సంపత్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ బాలరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్ల రాజు,జిల్లా చైర్మన్ లక్ష్మీనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, రఘు,అశోక్,ఎథిక్స్ కమిటీ చైర్మన్ రమణ,భూపాల్ పల్లి అర్బన్ అధ్యక్షులు రమేష్,కార్యదర్శి చారి, సీనియర్ వైద్యులు చారి,మోహన్ రెడ్డి అశోక్ రెడ్డి,భాస్కర్,రంజిత్, రవీందర్,శ్రీధర్,కుమార్ దేవేందర్,రాజు, నాగేందర్,స్వామి,శ్యామ్ భద్రయ్య,వైద్య మిత్రులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మిక సమ్మెకు మద్దతుగా భవన నిర్మాణ కార్మికులు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సంగం ఆధ్వర్యంలో లేబర్ కొడ్స్ రద్దు, కార్మిక చట్టాల పునరుద్ధరణకై జూలై 9 వ తేదీన దేశవ్యాప్త బందుకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం రోజున మహాదేవపూర్ భవన నిర్మాణ కార్మికులు మద్దతు తెలిపారు.భవన నిర్మాణ సంగం కార్మికులు మాట్లాడుతూ నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధించాలని, అలాగే బోర్డు నుండి కార్మికులకు రావాల్సిన క్లయిమ్స్ వెంటనే చెల్లించాలని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి ప్రభుత్వం తీసుకున్న మొత్తాన్ని బోర్డుకు జమ చెయ్యాలని దేశవ్యాప్తంగా ఎంతోమంది అమరుల త్యాగాలతో సాధించుకున్న 44 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకవచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని, ప్రభుత్వరంగసంస్థలన్ని ప్రయివేటు పరం చేస్తున్నారని,కార్మికుల హక్కుల పట్ల కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు వెనకకు తగ్గకుంటే ఈ సమ్మెను ఉధృతం చేస్తామనిహెచ్చరించారు.ఈకార్యక్రమంలోమహాదేవపూర్భవననిర్మాణకార్మికులుఉదారిగట్టయ్య,అయిలిసాంబమూర్తి,అర్జయ్య,సందీప్,వెంకన్న, ఓలి, లక్ష్మణ్,సారయ్య, మహేష్, మధు,కార్మికులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ డాక్టర్ లింగంపల్లి బిక్షపతి జీవితం వృధాగా పోలేదు

**మరణించినా జీవించు**

**- మహబూబాబాద్ మెడికల్ కాలేజీకి దేహదానం**

**- భవిష్యత్తు వైద్య విద్యార్థులకు పరిశోధన గ్రంథంగా ఉపయోగపడుతుంది**

**-తెలంగాణ నేత్ర శరీర అవయవదాతలు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్**



**మరిపెడ,జూలై09(ప్రజాజ్యోతి):** అవయవదానం,దేహదానం,అత్యున్నతమైన దానమణి, మానవత్వంతో అమర త్వం,మరణానంతర జీవం, మరణించి జీవించండి,అవనిపై అత్యున్నతమైన దానం అవయవ దేహదానమణి, మానవ జన్మకు మహా అవకాశం,నేత్రదానంతో అంధుల లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షు,దేహదానంతో భావి వైద్యుల పరిశోధనలకు గ్రంథం గా ఉపయోగపడవచ్చునని కామ్రేడ్ డాక్టర్ లింగంపల్లి బిక్షపతి చనిపోయిన తర్వాత దేహాన్ని కాల్చడం ద్వారా బూడిదపాలు చేయకుండా భవిష్యత్తు డాక్టర్లకు గురువుగా ఉపయోగపడేలా పార్థివ దేహాన్ని దానం చేయడం ప్రపంచంలో అత్యున్నత కార్యక్రమమని తెలంగాణ నేత్ర అవయవదాతల సంఘం తెలంగాణ రాష్ట్ర సహాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామస్తులు ప్రముఖ కామ్రేడ్ సీనియర్ నేత డాక్టర్ లింగంపల్లి బిక్షపతి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యుల అనుమతితో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు వారి పార్థివ దాహం దేహాన్ని దానం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని వారి సంస్మరణ సభలో బుధవారం నాడు ప్రభుత్వం అందజేసిన అభినందన పత్రాన్ని డాక్టర్ అశోక్ పరికిపండ్ల మరియు డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్ లతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా పలువురు కమ్యూనిస్టు నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు డాక్టర్ లింగంపల్లి బిక్షపతి సేవలను కొనియాడారు.

# మరిపెడలో సార్వత్రిక సమ్మె నిరసన ర్యాలీ సక్సెస్

**- కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతిఘటించాలి**

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య**



**మరిపెడ,జూలై09(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మరిపెడ మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా అలవాల వీరయ్య మాట్లాడుతూ కార్మిక సంఘాలు అనేక ఏళ్ల నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పాలకులు, కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలతో కార్మికులకు భంగం కలిగే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు మరొకసారి పునరాలోచన చేసుకొని 4 కార్మిక కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**భారీ కార్మిక ప్రదర్శన జాతీయ రహదారిపై రాస్తారోక..**

సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియుసి,ఏఐటీయూసీ ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.ప్రభుత్వ దావఖాన నుండి ప్రారంభమైన ప్రదర్శన కార్గిల్ సెంటర్, రాజీవ్ గాంధీ సెంటర్,శాంతి థియేటర్,బస్టాండ్ వద్దకు చేరుకుంది. ఇక్కడ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ – ఖమ్మం జాతీయ రహదారిపై సుమారు గంట సేపు రాస్తారోక నిర్వహించారు.కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు దుండి వీరన్న,మారగాని బాలకృష్ణ బాణాల రాజన్నలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న,అంగన్వాడి వర్కర్స్ అండ్ వెల్ఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, బిఐకేఎంఎస్ డోర్నకల్ నియోజకవర్గ నాయకులు మారగాని బాలకృష్ణ, ఏఐటియుసి జిల్లా నాయకులు అబ్దుల్ రషీద్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వడ్లకొండ ఉపేంద్ర, కెవిపిఎస్ జిల్లా నాయకులు జిన్న లచ్చయ్య వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుండ గాని మధుసూదన్,బాణాల రాజన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు, రైతు సంఘం మండల కార్యదర్శి కందాల రమేష్,అల్లి శ్రీనివాస్ రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు బోడపట్ల రాజశేఖర్,టియుసిఐ జిల్లా నాయకులు సత్యం,సిఐటియు నాయకులు నందిపాటి వెంకన్న,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాదగిరి ముత్తయ్య బిక్షం వెంకన్న సైదులు, ఏఐటియుసి నాయకులు రామారావు, నారాయణ,గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు అలవాల యాదగిరి,యాకూబ్, మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా షూ పంపిణీ

**చేసిన పూర్వ విద్యార్థి**



**మరిపెడ,జూలై09(ప్రజాజ్యోతి):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పరకజాల తండా పూర్వ విద్యార్థి అయిన భానోత్ అనిల్ కుమార్ ప్రస్తుతం పాఠశాల లోని విద్యార్థులకు షూ పంపిణీ చేశారు.అదేవిధంగా పాఠశాలకు ప్రహరీ గోడ లేక ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ప్రహరీగా గ్రీన్ మ్యాట్ ను సైతము బహుకరణ చేసి వారి పెద్ద మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాలకమిటీ చైర్పర్సన్ బానోత్ వినోద,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ హాఫీజర్, సహోపాధ్యాయురాలు గీతా దేవి, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశాంత్,గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ మరియు ఉపాధ్యాయ బృందం సత్కరించడం జరిగింది.

# కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీజిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

**-ఏఐసిసిటియు జిల్లా కార్యదర్శి కన్నూరి డానియల్**




**టేకుమట్ల జులై 09 ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రంలో వామపక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం సమ్మెలో ఆశాకార్యకర్తలు,ఆటో కార్మికులు,అమాలి కార్మికులుపాల్గొని సంపూర్ణంగా సమ్మెకుమద్దతు తెలిపారు.అనంతరం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్లను రదచేయాలని12గంటలపని దినాన్నితక్షణమేఉపసంహరించుకోవాలని భవన నిర్మాణ,ఆటో,అమాలి కార్మికులకుఅసంఘటితరంగా కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ స్కీం వర్కర్స్ ను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నూతన విద్యావిధానంరద్దుచేసి అందరికీఉచితవిద్యను అందించాలని 12 గంటలపనిదినాన్నితక్షణమే పసంహరించుకొని పాత పద్ధతిలో ఎనిమిది గంటల పని దినాన్ని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం10 గంటల పనిదినాన్ని ప్రవేశపెట్టడందుర్మార్గమైన చర్యఅనిఈడిమాండ్సపరిష్కారంఅయ్యేవరకుకేంద్రరాష్ట్రప్రభుత్వాలపైపోరాటాలుకొనసాగుతాయనిఅన్నారు.ఈకార్యక్రమంలోఐరెడ్డి తిరుమల,కట్లసునీత,సుజాత,శాంత,సరిత,రాజేశ్వరి,మానస,రాజయ్య,కుమారస్వామి,కన్నూరిరమేష్,రాజయ్య, తిరుపతి,రాజేందర్, దేవరాజు,మచ్చసారయ్య తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడిన యోధుడు బిక్షపతి

**- సంస్మరణ సభలో ఘన నివాళి**

**- సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య**




**మరిపెడ,జులై09(ప్రజాజ్యోతి):** నమ్మిన సిద్ధాంతం కోసం గ్రామంలో కడవరకు పోరాడిన యోధుడు అమరజీవి కామ్రేడ్ లింగంపల్లి బిక్షపతి అన్నారు.మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఓ ఫంక్షన్ హాల్ లో సంస్మరణ సభ జరిగింది.ఈ సందర్భంగా బిక్షపతి చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు.సభకు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అధ్యక్షత వహించగా సిపిఐ (ఎం) రాష్ట్ర నాయకులు జి నాగయ్య,జి రాములు,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరుడుగట్టిన భూస్వాములున్న ఈ ప్రాంతంలో కూలి,భూమి కోసం పోరాటాల నిర్వహిస్తూ అనేక దాడులను నిర్బంధాలను ఎదిరించిన నాయకుడు బిక్షపతి అన్నారు. మండలంలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేసిన మహోను బావులు ఆదర్శ కమ్యూనిస్టు లింగంపల్లి బిక్షపతి అన్నారు.ఆయన చనిపోయినంక కూడా కమ్యూనిస్టు ఆశయాన్ని నిలబెట్టాలని ఉద్దేశంతో తన పార్దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇవ్వడం రాబోయే తరానికి మార్గదర్శకంగా అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచాడని నాగయ్య తెలిపారు.ఆయన ఆశయాలను ఎల్లంపేటలో నిలబెట్టడానికి పాత తరం నాయకత్వం ప్రజా ఉద్యమాలకు రావాలని ఆయన కోరారు.కమ్యూనిస్టు పార్టీలో పనిచేసే నిలబడిన వారికి భవిష్యత్తు ఉంటుందన్నారు.అంతేగాక ఈరోజు పాలకులు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే ప్రజా ఉద్యమాలను మరింతగా తీవ్రతరం చేయాలని ఆయన కోరారు.

**-ఎల్లంపేటలోబిక్షపతి లేని లోటు తీర్చాలి:**

**- జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్:**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం బలంగా ఉండేదన్నారు.ఎల్లంపేటలో బిక్షపతి సిపిఐ(ఎం) పార్టీకి ఎనలేని కృషి చేశారని, ఆయన అందించిన స్ఫూర్తితో వారి కుమారుడు లింగంపల్లి దయానంద్ ఇప్పటికే జన విజ్ఞాన వేదిక లో రాష్ట్ర నాయకులుగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీకి లేని ప్రతిష్ట బిక్షపతి కమ్యూనిస్టు ఆఫ్ (మార్క్సిస్ట్) పార్టీకి సంపాదించి పెట్టారని, ఆయన ఇచ్చిన స్ఫూర్తితో పాతతరం నాయకత్వం ఆయన ఆశయాలను నిలబెట్టాలని శ్రీనివాస్ కోరారు.ఇవాళ రాజకీయ పార్టీలు పరిస్థితులు చూస్తే చాలా ఘోరంగా ఉన్నాయని ఎద్దేవ చేశారు. ఇవాళ ఈ పార్టీలో ఉంటారు. తెల్లారేసరికి ఇంకే పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి నెలకుందన్నారు. బూర్జువ భూస్వామ్య పార్టీల విధానాలు ప్రజలు విసిగి పోయారని. నేడు నడుస్తున్న పెట్టుబడిదారు సమాజంలో ఆకలి దరిద్రం,నిరుద్యోగం పెరిగిపోతుంటే పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.రానున్న తరానికి యువతరం నాయకత్వం వహించాలని,పాలకులు చేస్తున్న దోపిడీ విధానాన్ని అరికట్టాలంటే కమ్యూనిస్టు పార్టీలు చేస్తున్న విధానాలను ప్రజలకు వివరించాలన్నారు,ఈ నేపథ్యంలో యువతరం కమ్యూనిస్టు పార్టీల వైఫ్ రావాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ యువతరానికి పిలుపునిచ్చారు. అనంతరం బిక్షపతి సహచరులు కళాకారులు కళా ప్రదర్శనలు చేశారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న, జిన్న లచ్చయ్య, కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య,దొంతు మమత, ఎల్లంపేట శాఖ కార్యదర్శి తాడూరి వీరేకులు, దుండి వీరన్న,కొయ్యడ రామయ్య, అలవాల పురుషోత్తం,తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి**

**యాకూబ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఆర్ ఆర్**

**3000 రూపాయల ఆర్థిక సహాయం అంద చేత**

**రాయపర్తి ,జూలై 9, ప్రజా జ్యోతి:**ఆధ్యాత్మిక చింతనా తో పాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారంరాయపర్తి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఎండీ. యకూబ్ అన్నారం దర్గాలో బుధవారం కందూర్ చేయగా, ఎండీ యకూబ్ కు శుభాకాంక్షలు తెలిపి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ సర్పంచ్, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ నాయకుల పోగులకొండ వేణు, పాము మనోహర్,అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# కార్మికచట్టాలను పరిరక్షించుకోవాలి

**తొర్రూరులో కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె జయప్రదం**

**తొర్రూరు,జులై 9( ప్రజా జ్యోతి ):**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును ఎండగట్టేందుకు కార్మికులంతా ఐక్య పోరాటాలతో కార్మిక చట్టాలను పరిరక్షించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, టియుసిఐ జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు వెంకటాచారి, ఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఉడుగుల లింగన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామచంద్రు లు డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆల్ ట్రేడ్ యూనియన్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె లో భాగంగా స్థానిక పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనం నుండి గాంధీ సర్కిల్ మీదుగా బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విధంగా సంస్కరణలు చేస్తుందని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి 4 కోడ్లుగా కుదించారని విమర్శించారు. కార్మికుల సంఘం పెట్టడం సమ్మెలు చేసే అవకాశం లేకుండా చేశారని సమ్మె చేస్తే సస్పెండ్ చేసి కేసులు పెట్టే విధంగా పొందుపరిచారని విమర్శించారు. యాజమాన్యాలకి అనుకూలంగా 4 లేబర్ కోడులు తీసుకువచ్చారని.. ఒకవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని దేశ సార్వభౌమత్యాన్ని తాకట్టు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటు వ్యవసాయ రంగాన్ని ఇటు వ్యవసాయ అనుబంధం ఉపాధి హామీ రంగాన్ని దెబ్బతీసే విధంగా పార్లమెంటు నిర్ణయాలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి కార్మిక చట్టాలను రక్షించుకోవాలని కార్మికులందరూ సంఘటితంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులు, శ్యామ్, రామచంద్రు, కిరణ్, శ్రీరాం పుల్లయ్య, కొమ్మనబోయిన యాకయ్య, సాయిమల్లు, దొనక దర్గయ్య, తిమ్మిడి రవి, గూడేల్లి ఎల్లయ్య, మంగళపల్లి మల్లయ్య, మున్సిపాలిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమ్ము దేవేందర్, మహేందర్, బిక్షపతి, రామస్వామి, హెచ్ యాకయ్య, ధరావత్ బిక్షపతి, సాయిలు, ఊడుగుల లింగయ్య లేక మల్లయ్య, కొండ సుధాకర్, ప్రభాకర్, శ్యాంసుందర్, పల్లె వెంకటేష్, ఇసంపల్లి యాకన్న, మంగళపల్లి నాగరాజు, మధు, పందుల మహేష్, కొండా రాము, అంగన్వాడీలు శైలజ, పద్మ, సురేఖ, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**చెన్నారావుపేట జులై 9 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలో వివిధ గ్రామాలలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి పిలుపుమేరకు గ్రామ గ్రామాన ఇందిరా మహిళా శక్తి సంబరాలను మహిళా సంఘాల సభ్యులు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున నిర్వహించారుగ్రామాలలో, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సిహెచ్ సుజాత ఆధ్వర్యంలోఎల్లయ్యగూడెం లో మాట్లాడుతూ సకాలంలో వడ్డీ లేని రుణాలను అందిస్తూ, 20 లక్షల వరకు బ్యాంకు రుణాలు అందిస్తూ, 2 లక్షల వరకు ప్రతి సభ్యురాలికి రుణ బీమా, 10 లక్షల వరకు ప్రమాద బీమా, మహిళా సంఘాలకు సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు, గోడం ల నిర్వహణ, ఆర్టీసీ బస్సు లు, క్యాంటీన్ నిర్వహణ, మిల్క్ పార్లర్లు, బ్యాక్ యాడ్ పౌల్ట్రీలు, సబ్సిడీ రుణాలు, మొదలగునవి ప్రభుత్వం అందిస్తున్నందుకు గుర్తుగా మహిళలు స్వచ్ఛందంగా చెన్నారావుపేట మండలంలో అన్ని గ్రామాలలో ఈ రోజున ఇందిరా మహిళా శక్తి సంబరాలను జరుపుకుంటున్నారని సీసీ సుజాత తెలిపారు.ఏపీఎం లు ఈశ్వర్, ప్రేమ్ రాజు లు కోనాపురం చెన్నారావుపేట గ్రామాలలో జరిగిన సభలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మహిళలు తీసుకునే ప్రతి ఋణము ఆదాయ అభివృద్ధి కోసం ప్రణాళికలు చేపట్టాలని, ఉత్పత్తి రంగంలో ముందుకొచ్చే మహిళలకు అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వం నుండి సిబ్బంది అందించడానికి సిద్ధంగా ఉన్నారని,



మార్కెటింగ్ మెలుకువలు, ప్యాకింగ్, లేబులింగ్, అంశాలలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ దిశలో ప్రతి మహిళా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.వివిధ గ్రామాల్లో మహిళా శక్తి సంబరాలను పురస్కరించుకొని అభివృద్ధి చెందిన మహిళలు వారి యొక్క విజయ గాథలను సభ్యులకు వివరించడం జరిగింది, ఆర్థిక అభివృద్ధి కోసం యూనిట్లను ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలోకి వచ్చిన మహిళలను సత్కరించుకోవడం జరిగింది. మహిళా సంఘాలకు చేయూత నిస్తూ గ్రామస్థాయిలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను విజయవంతం చేసిన గ్రామ సంఘం ప్రతినిధులకు, పేదరికం ను జయించిన మహిళలకు ఈ సందర్భంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వివోఏలు గ్రామ సంఘం ప్రతినిధులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ఎం సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

**తొర్రూరు, జులై 9 ( ప్రజా జ్యోతి ):** జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.ఈ మేరకు బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట



నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది సేవలను క్రమబద్ధీకరించాలన్నారు. 2018లో 510 జీవో ద్వారా నష్టపోయిన ఎన్ హెచ్ ఎం అన్ని కేటగిరీల ఉద్యోగులందరికీ బేసిక్ పే అమలు చేయాలన్నారు.కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన వారికి రూ.10 లక్షల బెనిఫిట్ అందించాలన్నారు.ఏజెన్సీ వ్యవస్థ రద్దు చేసి ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలన్నారు.మహిళా ఉద్యోగులకు 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బి. శోభ,బి.ప్రేమలత,కె.శారద, సృజన,డి.జ్యోత్స్న,నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు టీడబ్ల్యూజేఎఫ్ సంఘీభావం

**- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్**

**వరంగల్ సిటీ, జూలై 09(ప్రజాజ్యోతి):** దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. బుధవారం వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమైన వామ పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన మహా ర్యాలీ లో టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ వల్ల చట్టాలు రద్దు, 1955, 1958 లో చేసిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు రద్దు కాబోయే విషయంలో, ఆ ప్రమాదాన్ని ఎండ కట్టే భాగంగానే వామపక్షాలు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మె కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ తక్షణ కార్యక్రమం తీసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తు కార్మిక సంఘాల పోరాటాల్లో ఐక్యంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సిద్ధంగా ఉంటున్నారు. నరేంద్ర మోడీ చేపట్టిన నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని




ఉద్యమంలో ఫెడరేషన్ ముందు భాగంలో ఉంటుందని, ఈ సమ్మెలో కార్మికులు మేధావులు కర్షకులు అధిక సంఖ్యలో హాజరయ్యారని తెలిపారు. రాబోయే రోజుల్లో కార్మిక పోరాటా ల్లో అందరూ సంఘీభావం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, ఉపాధ్యక్షులు ఈర్ల సురేందర్, కోశాధికారి గాయపు రాజు రెడ్డి, చిలువేరు శ్రీకాంత్, గుర్రాల శ్రీనివాస్, సదిరం కుమార్, ఎండీ.అక్మల్ పాషా, మోడం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.... విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి

**పర్వతగిరి, జులై 09 (ప్రజాజ్యోతి):** విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన పర్వతగిరి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధిత రైతు జూలపెల్లి దేవేందర్ రావు తెలిపిన వివరాలు ఇలా.. తన దుక్కిటెద్దు రోజువారీగా మేతకు వెళ్లిన క్రమంలో రక్షణ లేని ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎర్త్ వైరుకు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే



మృతి చెందనదని, దాని విలువ 90 వేల పైనే ఉంటుందని, ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని విద్యుత్ అధికారులను కోరారు. ఇటీవల రెండు లేగ దూడలు కూడా అదే ట్రాన్స్ఫారం కి దాదాపు వంద మీటర్ల దూరంలో ఉన్న ఇంకో ట్రాన్స్ఫారం వద్ద మరణించిన కానీ విద్యుత్ అధికారులకు ఎలాంటి చలనం లేదని భూమికి ఒక ఫీట్ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ని సరైన ఎత్తులో గద్దెలు నిర్మించి లేగ దూడలు గేదెలకు తాగకుండా, అధిక విద్యుత్ సరఫరా చేసే ఎర్త్ వైర్ కి సరైన కంచెను నిర్మించాలని స్థానిక రైతులు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు. విద్యుత్ అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించడమే దుక్కిటెద్దుల మూగజీవాల ప్రాణాలు కరెంట్ తీగలు తగిలి తక్కువ సమయంలోనే ఎక్కువ జీవాలు ప్రాణాలు కోల్పోతున్నాయని ఇప్పటికైనా విద్యుత్ అధికారులు నిద్రమత్తును వీడి మూగజీవాల ప్రాణాలు కాపాడాలని గ్రామ రైతులు అన్నారు.

# ఎస్సీల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

**-టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య**



**హసన్ పర్తి, జులై-09(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవికి వన్నెతెచ్చిన వ్యక్తి నాగరిగారి ప్రీతం అని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు. ప్రీతం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా బుధవారం హసన్ పర్తి మండలం భీమారం గ్రామంలో రాజభద్రయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కుల్లో భాగంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టి మొదటి సంవత్సరం పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో నడిపేందుకు చైర్మన్ నాగరిగారి ప్రీతం కృషి అభినందనీయమని తెలిపారు. ప్రీతం భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆశిస్తున్నట్లు రాజభద్రయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా చైర్మన్ గొరె మహేందర్,ఎస్సీ సెల్ నాయకులు నందిపాక భాస్కర్, ఎర్ర ప్రకాష్, బొడ్డు ప్రసాద్,నాత్తి కొర్నేలు, రాజయ్య,వినయ్,ప్రకాష్, కొయ్యడ విజయ్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట జూలై 9 ప్రజా జ్యోతి :** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన సవరం జోసెఫ్ పెయింటర్ ఇటీవల మృతి చెందాడు, మృతుడి కుటుంబానికి పత్తిపాక జీవనజ్యోతి సహాయక సహకార పరపతి సంఘం సభ్యులు 22,000 వేల రూపాయల నగదు 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లు అందజేత




**వరంగల్ సిటీ, జూలై 09(ప్రజాజ్యోతి):**
నగరంలోని ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్లు పోగోట్టుకున్న ఐదుగురు వ్యక్తుల ఫోన్లను బుధవారం అందించారు. ఈ సందర్భంగా సీఐ సెల్ ఫోన్లని ఏంఎ షుకూర్ మాట్లాడుతూ సిఈఐఆర్ పోర్టల్ ను ఉపయోగించి ఫోన్లను ట్రాక్ చేసి వాటిని తిరిగి సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వ్యక్తులకు అందించినట్లు తెలిపారు. ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, రోహిత్, ఇట్టి సెల్ ఫోన్ లను ట్రాక్ చేసి దొరకపట్టినటువంటి ఆన్లైన్ రైటర్ సందీప్, క్రైమ్ కానిస్టేబుల్ దీపక్ లను ఇన్స్పెక్టర్ అభినందించడం జరిగింది.

## కొండా మురళిని కలిసిన కాంగ్రెస్ లీగల్ సెల్ నాయకులు



**వరంగల్ సిటీ, జూలై 09(ప్రజాజ్యోతి):**
ఇటీవల నూతనంగా నియమితులైనా పోక్సో కోర్ట్ పిపి గంప వెంకట రమణ, అదనపు జిల్లా కోర్ట్ పి పి బి. వెంకట్రాంనాయక్, జిల్లా లీగల్ సెల్ నాయకులు బుధవారం నగరంలోని రామ్ నగర్ లో గల కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదార్ రావు ను జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు లీగల్ సెల్ సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కొక్కొండ రమేష్, ముదసిర్ అహ్మద్ ఖయ్యుమ్, పిల్లి కార్తీక్, గన్ను హరిహర కుమార్, అమృత రావు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి మండలంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**హసన్ పర్తి, జులై-09(ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలను హసన్ పర్తి మండలంలోని సిద్దాపూర్, అర్వపల్లి గ్రామాలలో గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలుఇవ్వడంతోమహిళలుఆర్థికపరిపుష్టినిసాధించాంగలుగుతున్నామని తెలిపారు. సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే భీమా సౌకర్యం కల్పించడంతో మహిళల కుటుంబాలకు భరోసానిస్తుందని తెలిపారు. అనంతరం మహిళలు తమ సంబంధిత శాఖ మంత్రి సీతక్క జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటి, అర్వపల్లి గ్రామంలో తాము ఇంటింట పోగు చేసిన సన్న బియ్యాన్ని ఒక పేద మహిళకు అందించారు.సిద్దాపూర్ లో సీనియర్ మహిళా సంఘ నాయకురాలు జట్టి ఐలమ్మను సభ్యులు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ దుర్గం అనురాధ,గ్రామ సంఘాల లీడర్లు కందాల రమ , మంజుల, మాధవి, తండ రమ, విజయ,అనూష ,దుర్గ, శారద, వివో ఏలు బిక్షపతి, పరమేశ్వరి, వనిత తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే.

**ఎల్కతుర్తి జులై 9 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిలుగుల గ్రామానికి చెందిన పెద్ది శ్రీనివాస్ రెడ్డి, దేవాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, తల్లి సౌందర్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ కెప్టెన్ లక్ష్మీ కాంతారావు మాజీ శాసనసభ్యులు ఒడితల సతీష్ కుమార్ రాష్ట్ర నాయకులు ఇంద్రనీల్ బాబు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల ప్రదీప్ గౌడ్, జగన్నాథ



పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పెద్ది ప్రమోద్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు ర్యాలీ

**హసన్ పర్తి, జులై-09(ప్రజాజ్యోతి):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని సీఐటీయూ హసన్ పర్తి మండల కార్యదర్శి పుల్ల అశోక్ అన్నారు. బుధవారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పుల్ల అశోక్ ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కు వినతి పత్రము అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద సుచందర్ మాట్లాడుతూ 2019లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో నాలుగు లేబర్‌కోడ్లు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పనిదినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పనిచేయించుకునేందుకు



యాజమాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి వేలు సుమన్. ఏఐఏడబ్ల్యూయు జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత,డివైఎఫ్ఐ నాయకులు నాంపల్లి మౌనిక, సిఐటియు నాయకులు ఉడత శ్రీవాణి, జనగాం శ్రీనివాస్, లోకిని శ్రీనివాస్,బొమ్మగాని వనజ, ఎండి అనిఫా,ఎండి అసిమా, సుధాకర్, పద్మ,రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు,పురుగు మందుల షాపుల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

**-వ్యవసాయ అధికారి రాంజీ**

**బయ్యారం,జులై 9. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంజీ, తాహశీల్దార్ నాగరాజు,ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం పలు ఎరువులు పురుగుమందుల షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రామచంద్రాపురం గ్రామంలో సన ఫర్టిలైజర్స్,శ్రీరామ ఫర్టిలైజర్,విత్తన షాపులకు సంబంధించిన విత్తన ఎరువుల గోదాములను పరిశీలించారు.షాపులలోని బిల్లులు,స్టాక్ రిజిస్టర్,ఈపాస్ మెషిన్,స్టాక్ బోర్డులను తనిఖీ చేశారు.ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్,ఈపాస్ మెషిన్ అప్డేట్ చెయ్యాలని రైతులకు తప్పనిసరిగా బిల్స్ ఇవ్వాలని ఆదేశించారు.ఎరువులు,విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే



కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తనిఖీలో రామచంద్రపురం ఏఈఓ అఖిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్యం పథకాన్ని అమలు చేయడానికి త్రిసభ్య కమిటీ

**-దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి**



**పాలకుర్తి జులై 09/ ప్రజా జ్యోతి /**
ధూప దీప నైవేద్యం పథకాన్ని అమలు చేయడానికి దేవాలయాలలో డిడిఎస్ త్రీసభ్య కమిటీ సభ్యులు, మండలంలోని వల్మిడి, మంచుప్పుల, ఎల్లా రాయిని తొర్రూర్ లో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి బుధవారం పరిశీలించారు. అనంతరం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 45 దేవాలయాలు ధూప దీప నైవేద నైవేద్యం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న ఆలయాలను పరిశీలించి ఉన్నతాధికారు లకు నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవగిరి అనిల్ కుమార్, త్రిపురారి మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

**- పంచాయతీ రాజ్,స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు.బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇన్ఫోసిస్ సంస్థచే ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ల్యాబ్ ను మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. విద్యార్థులు ఇప్పటినుండే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు.తాను కూడా ప్రాథమిక,ఉన్నత విద్య, ములుగు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుకున్నానని,ఆ రోజుల్లో ఎస్టీ హాస్టల్ లో ఉండి,పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేవారని చదువుపై ఉన్న ఆసక్తితో తాను పిహెచ్ డి పూర్తి చేశానని,ఉన్నత లక్ష్యాలను సాధించడానికి పేదరికం అడ్డుకాదని విద్యార్థులు గుర్తించాలని అన్నారు. అత్యంత పేద కుటుంబం నుండి వచ్చిన తాను ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించానని రాజకీయ రంగంలో రాణిస్తున్నానంటే తాను అభ్యసించిన చదువు ఉన్నత విద్యా తనకు ఎంతో ఉపయోగపడిందని అన్నారు.చదువుకున్న పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో ఇన్ఫోసిస్ సంస్థ ద్వారా 10 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సాంకేతిక విద్యను పెంపొందించుకొని ఉత్తమ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మంత్రి తెలిపారు.అనంతరం పాఠశాలలో ఆరు లక్షల నిధులతో మూడు టాయిలెట్ బ్లాకుల నిర్మాణ పనులను మంత్రి సీతక్క,కలెక్టర్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి డి చంద్రకళ,సెక్టోరల్ అధికారులు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి,గుల్లపల్లి సాంబయ్య,డిఎస్ఓ జయ దేవ్,మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, పాఠశాల హెడ్ మాస్టర్ ఝాన్సీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు ప్రేమతో.. పుస్తక ఆవిష్కరణ

**- తెలుగు ఉపాధ్యాయుడు రచయిత, కవి, డాక్టర్ మడత భాస్కర్**



**పర్వతగిరి, జూలై 09 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రచయిత, కవి, డాక్టర్ మడత భాస్కర్ సంపాదకత్వంలో వస్తున్న 'అమ్మకు ప్రేమతో' బృహత్ లేఖా సంకలనం ఆవిష్కరణ నేడు గురువారం, గురుపూర్ణిమ రోజున జరగనుంది. జూమ్ అంతర్జాలంలో గురువారం సాయంత్రం 6 గంటలనుంచి జరగనున్న ఈ కార్యక్రమానికి చక్రవర్తుల శ్రీనివాస్ అధ్యక్షత వహిస్తారు. దేశపతి శ్రీనివాస్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యా శాఖాధికారి మామిడి జ్ఞానేశ్వర్, గౌరవ అతిథిగా ఆకెళ్ల రాఘవేంద్ర, ప్రత్యేక అతిథిగా గీతాంజలి (డా. భారతి), విశిష్ట అతిథిగా నెల్లుట్ల రమాదేవి ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పాక రమేశ్ బాబు ఆత్మీయ అతిథిగా పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో బండారి రాజ్ కుమార్ పుస్తక సమీక్ష చేయనున్నారు. చక్రవర్తుల రాధాకృష్ణ సాహితీ వేదిక, వరంగల్ వారు నిర్వహించే ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులే..

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలి

**బయ్యారంలో కార్మిక సంఘాల సమ్మె**



**బయ్యారం జులై 9 ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:...దేశవ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నుండి మెయిన్ రోడ్డు వరకు కార్మికుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. అనంతరం మెయిన్ రోడ్డుపై కార్మికుల నిరసన కార్యక్రమం చేపట్టి కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని నినాదించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి కార్మిక సంఘ నాయకులు టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, సిఐటియు జిల్లా నాయకులు వల్లాల వెంకన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కె మదర్ ల్లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు ఉపాధిని అవుట్సోర్సింగ్ చేయడం స్థిర-కర ఉపాధిని తీసుకురావడం ఆమోదెర్యం కాదని అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని అన్నారు, ఈపీఎఫ్ పెన్షన్ కనీసం 9000 రూపాయలు చెల్లించాలని వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు స్కీం వర్కర్లకు మోటర్ కార్మికులకు నిర్మాణ కార్మికులకు వైద్య సహాయం క్రమబద్ధమైన ఆదాయం పెన్షన్ ఉండేలా చూడాలని అన్నారు. ఒక కార్మిక సంఘం ఏర్పాటు చేసుకోవాలని లేబర్ కమిషన్ ముందు దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ నమోదు చేసుకోవాలి ,అలానే సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐఎల్ఓ కన్వెన్షన్ లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేశారు. ద్రవ్యోలుభాన్ని నియంత్రించాలని ఆహార పదార్థాలు మందులు వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నులు మినహాయించాలని అన్నారు. వంటగ్యాస్ పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంఖాన్ని తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రిక చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం ఆపేయాలని జాతీయ ఆస్తుల అమ్మకాలను నిలిపేయాలని ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదన చట్టాన్ని సవరించాలి. బొగ్గు ఉత్పత్తుల నుండి వచ్చే లాభంలో 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం ముఖ్యంగా రైతులు గిరిజన వర్గాల సంక్షేమ కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫారసు ప్రకారం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని విత్తనాలు ఎరువులు, విద్యుత్ పై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలని పంటల బీమాను ప్రవేశపెట్టాలి రుణ బాధ్యతను రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు విద్యుత్ సవరణ చట్టం 2022 రద్దు చేయాలని విద్యుత్తు రంగంలో ప్రైవేటీకరణ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని సంవత్సరానికి ?200 రోజులు ఉపాధి హామీ ఇవ్వాలని రోజుకో 600 వేతనాలు ఇవ్వాలని అన్నారు అందరికీ ఉచిత విద్యా వైద్యం అందించాలి ఆరోగ్య సంరక్షణకు తాగునీరు పారిశుధ్య గృహ నిర్మాణం అంశాలపై ప్రభుత్వం హామీలు ఇవ్వాలి 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి అడవి హక్కుల చట్టం ఎఫ్ ఆర్ ఏ కఠినంగా అమలు చేయాలి జీవ వైవిధ్య చట్టం 2023 అటవీ వినియోగ చట్టాన్ని చేసిన సవరణలు ఉపసంహరించుకోవాలి అడవి భూముల్ని పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణ అన్నిటిని తొలగించాలి తద్వారా అటవీ భూమిని రక్షించుకోవాలి భవన నిర్మాణ కార్మికులకు స్కీం వర్కర్లకు ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలి ఇస్లాం పోర్టల్ నమోదు చేసుకొని కార్మికులందరికీ సంక్షేమ నిధి ఉపయోగించి ఆరోగ్య భీమా పురుడు ప్రయోజనాలు సహాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అలానే ఈ సార్వత్రిక సమ్మెకు సంఘీభావం తెలియజేస్తూ వివిధ రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజయ్య,ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బండారు ఐలయ్య, ఏఐయుకేఎస్ జిల్లా నాయకులు జగ్గన్న లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ ప్రభుత్వ రంగ కార్మికులుగా గుర్తించాలని మోడీ కార్పొరేట్ శక్తులకు దాసోహం చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే ఈ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ బయ్యారం ఏరియా కార్యదర్శి పూజల లచ్చయ్య,రైతు సంఘం నాయకులు నంబూరి మధు,సిఐటియు నాయకులు మోహన్, పి వై ఎల్ నాయకులు తుడుం వీరభద్రం, రైతు కూలీ సంఘం నాయకులు రామగిరి బిక్షం,తోకల వెంకన్న,భక్తుల ధనుంజయ,గుర్రం పూర్ణ,ఎస్.కె లతీఫ్,అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు,హమాలీ కార్మికులు, ట్రాక్టర్ వర్కర్స్,ఆటో వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్లలో ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం



**జనగామ (కొడకండ్ల) జూలై 8 (ప్రజాజ్యోతి) :** ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొడకండ్ల మండల కేంద్రంలో కొడకండ్ల మండల కన్వీనర్ సున్నపోజు విశ్వాస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సున్నపోజు విశ్వాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయవాదం కోసం పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, దేశంలో జాతీయ భావాలు విద్యార్థుల్లో నింపాలని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థ ఏబీవీపీ అని అన్నారు. జులై 9 1949 ఢిల్లీ యూనివర్సిటీలో కొంతమంది విద్యార్థులు తో ప్రారంభమైన విద్యార్థి సంఘం 56 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగుతుందని తెలిపారు. జాతీయ జెండా కోసం ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాహుల్, మహేష్, సోమన్న,గణేష్, సోహెల్, అజయ్, సల్మాన్, సాత్విక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పశు సంపదకు మహోన్నత చేయూత

**గుండ్రపల్లిలో అపూర్వ పశువైద్య శిబిరం - "మీ పశువుల సంరక్షణకు మేము సైతం!'**




**నెక్కొండ జూలై 9,(ప్రజా జ్యోతి):** మామనూర్ పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో, జాతీయ సేవా పథకం (న్ న్ న్) భాగస్వామ్యంతో నిర్వహించిన ఒక బృహత్తర ఉచిత పశు వైద్య చికిత్స శిబిరం పశుపోషకులకు మరియు జంతు ప్రేమికులకు గొప్ప ఆశాకిరణంగా నిలిచింది. పశు సంవర్ధక శాఖ వరంగల్, స్పై ఈసీ, కారస్, కోరీస్ కంపెనీల సంయుక్త సహకారంతో జరిగిన ఈ అపూర్వ శిబిరం, "మీ పశు వుల సంరక్షణకు మేము సైతం!" అంటూ బలమైన సందేశాన్ని అందించింది.ఈ విశాలమైన శిబిరంలో సుమారు 243 పశు వులకు (75 గేదెలు, ఆవులు, 150 మేకలు, గొర్రెలు, 5 కుక్కలు) అత్యున్నత స్థాయి వైద్య సేవలు అందించబడ్డాయి. సమగ్ర నట్టల నివారణ, గర్భ నిర్ధారణ పరీక్షలు, మరియు అవసరమైన మందుల పంపిణీ ఉచితంగా జరిగాయి. పశువులలోని జనన సంబంధిత సమస్యలు, అనిస్ట్రస్, రిపీట్ బ్రీడింగ్, గాయాలు, మరియు సంక్రమణ వ్యాధుల నివారణకు సమర్థవంతమైన చికిత్సలు అందించబడ్డాయి. అంతేకాకుండా, అధిక పాల దిగుబడిని సాధించడానికి పాటించాల్సిన శాస్త్రీయ మెలకువలు మరియు సూచనలను నిపుణులైన వైద్యులు రైతులకు అందించారు.డా. ఎం. శ్రీనివాస రెడ్డి, డా. పి. శ్రీనివాస్, డా. మమత, న్ న్ న్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎస్. వంశీ కృష్ణ, డా. రాజశ్రీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, మరియు గోపాలమిత్రుల నిరుపమానమైన అంకితభావంతో ఈ శిబిరం అఖండ విజయం సాధించింది. ఈ కార్యక్రమం కేవలం పశువుల ఆరోగ్యానికే కాకుండా, భావి పశువైద్యులకు అమూల్యమైన ఆచరణాత్మక అనుభవాన్ని అందించి, గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య సేవలను మరింత బలోపేతం చేయడానికి మార్గం వేసింది.



## మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రమాద బీమా, పెన్షన్ కల్పించాలి




**శాయంపేట జూలై 9 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం భోజనం కార్మికులకు పని భద్రత కనీస వేతనం లభించడం లేదని కార్మికులకు ప్రమాద బీమా పెన్షన్ కల్పించాలని తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మల రామూర్తి అన్నారు.మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవనం లో మధ్యాహ్నం భోజన మండల అధ్యక్షురాలు మామిడి రాధమ్మ,కార్మికురాలు కలిసి పలు డిమాండ్లతో ఎంఈఓ గడ్డం బిక్షపతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు ఈ నెల 9 న పరిష్కరించకపోతే సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి దేవి, స్వరూప, పాల్గొన్నారు.

# యూరియా కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరిగింది

**- కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు..!**

**- యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్..!**



**కమలాపూర్ జూలై 9 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం యూరియా కేటాయింపులు తగ్గించడంతో తెలంగాణ రైతన్న గారికి తీవ్ర అన్యాయం జరిగిందని కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూడ శ్రీకాంత్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో దూల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ రంగానికి అవసరమైన యూరియా మొత్తాన్ని రాజకీయ కుట్రతో ఇతర రాష్ట్రాలకు మళ్లించడం అన్యాయమని, బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాలకు యూరియాని ఎక్కువ శాతం మళ్లించడం అన్యాయం అన్నారు. 2024 ఖరీఫ్ సీజన్లో తెలంగాణకు గత సంవత్సరం 60 టన్నుల యూరియా కేటాయించి ప్రస్తుత సంవత్సరం 30 టన్నుల యూరియా మాత్రమే పంపించడం అన్యాయం అన్నారు. ఆర్ఎఫ్సిఎల్లో తయారైన యూరియాను మొదట తెలంగాణకే కేటాయించాల్సిన నిబంధనలను మరిచారని, రాజకీయ ప్రేరణలకంటే రైతన్నల సంక్షేమమే ప్రాధాన్యమన్నారు. యూరియా కోసం రైతులు శోభకు గురైతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని దుయ్యబట్టారు.

## కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం లేబర్ కోడులు

**- సిపిఎం**




**పాలకుర్తి జూలై 09/ ప్రజా జ్యోతి /** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తూ కార్మికులను కట్టు బానిసలు చేసే విధానాలను అవలంబిస్తుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాచర్ల సారయ్య. ఏవోఐ రాష్ట్ర నాయకులు సోమా అశోక్ బాబు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమ సత్యం. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్ తెలిపారు.బుధవారం నియో జకవర్గ కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్క రించుకొని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గుడివాడ చౌరాస్తానుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ తో చౌరస్తాలోమానవహారం నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చి కార్మికుల హక్కుల ను కాలరాస్తుంద న్నారని, నాలుగు లేబర్ కోడులు అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుందని, సమ్మె చేసే హక్కు లేకుండా పని గంటల పెంపు కార్మికులకు భద్రత లేకుండా పోతుంద న్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మికులు ఐక్యంగా పోరాటం నిర్వహించాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికు ఉద్యమంపై దాడి చేస్తుందని తెలిపారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అందుతాయని మరోవైపున కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తునయన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం. రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కూలి ఇవ్వాలని. ఉపాధి హామీని నిర్వీర్యం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం శ్రీలత,అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఉపేంద్ర, పెంతల బిక్షం,గీత, శోభా, భాగ్యలక్ష్మి,శోభ, ఆశ వర్కర్ యూనియన్ నాయకులు పసలాది శోభ, కల్పన,సరిత, ప్రమీల, సప్పు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కుక్కల సోమన్న, పరంజ్యోతి, అమాలి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు అంబటి సోమయ్య, సమ్మయ్య, పరశురాములు, తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఎర్ర బిక్షపతి, నరసయ్య, ప్రశాంతు, పెండ్లి భాస్కర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా ఉప్పల మహేష్



**జనగామ (కొడకండ్ల) జూలై 09 (ప్రజాజ్యోతి):** బీజేపీ కొడకండ్ల మండల ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన ఉప్పల మహేష్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఉప్పల మహేష్ మాట్లాడుతూ తనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అందరిని కలుపుకొని పోతూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ నియమానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీ మాన్, పాలకుర్తి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కోటి, రాష్ట్ర నాయకుడు ధరావత్ శ్రీను, మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్, కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కమలాపూర్ నూతన ఎస్సై మధుకి ఘన సన్మానం..!

### ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేత పుల్ల శోభన్ బాబు

### శాంతి భద్రతల పరిరక్షణకై పని చేయాలి: ఎస్సై అనంతగిరి మధు



**కమలాపూర్ జూలై 9 ప్రజా జ్యోతి న్యూస్ :** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకై పోలీసులు క్రియాశీలక పాత్ర పోషించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పుల్ల శోభన్ బాబు అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ పోలీస్ స్టేషన్ నూతనంగా విధుల్లో చేరిన అనంతగిరి మధును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మధు మాట్లాడుతూ మండలంలో నూతనంగా పోస్టింగ్ తీసుకోవడం సంతోషకరంగా ఉందని పోలీసులు ప్రజల యొక్క సమస్యలను నెరవేర్చడం కోసం పనిచేస్తున్నారని ఏ కష్టం వచ్చినా నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించకుండా ఎక్కడ ఎలాంటి తప్పు జరిగిన పోలీసులకు వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కొండపాక మనీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### పార్టీలకు అతీతంగా

## సంక్షేమ పథకాలు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, జూలై 09,(ప్రజా జ్యోతి):** పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణ, మండలం, నడికూడ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 4,030 మందికి 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్కతుర్తి ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో సంబరాలు

**ఎల్కతుర్తి జూలై 9 ( ప్రజా జ్యోతి):** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు ఎల్కతుర్తి మహిళలందరూ కలిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి మహిళల పట్ల చూపిస్తున్న ప్రేమ అభిమానాన్ని చాలా సంతోషంగా ఉందని మహిళల కోసం ఉచిత బస్సు మహిళా సంఘాలకు అభివృద్ధి చెందే విధంగా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలందరూ రుణపడి ఉంటారని మహిళా సంఘం నాయకులు తెలియజేశారు మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అనేక పథకాలు మహిళలని ముందుండే రేవంత్ సర్కార్ మహిళలు కోటీశ్వరులు కావాలని చేస్తున్న మంచి మంచి కార్యక్రమాలు మాకు ఎంతో సంతోషకరంగా ఉందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలందరూ రుణపడి



ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేశారు ఇందిరా మహిళా శక్తి సంబరాల సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి సీతక్క పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల మహిళా సంఘాల మహిళలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలి

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు దాసరి క్రిష్ణారెడ్డి, గాడిపెల్లి మధు
- కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంఘీభావం
- హనుమకొండలో ర్యాలీ - కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 09,(ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక నల్ల చట్టాలను ఎత్తివేయాలని, దేశంలో వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని ఐజేయూ జాతీయ నాయకులు దాసరి క్రిష్ణారెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ హనుమకొండలో జాతీయ కార్మిక సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక ఏకశిలా పార్క్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్న అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి క్రిష్ణారెడ్డి, గాడిపెల్లి మధు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు కేంద్రం తక్షణమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన నల్ల చట్టాలను ఎత్తివేసే వరకు జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని అన్నారు. ఈ ర్యాలీ, ధర్నాలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, నాయకులు బండి పర్వతాలు, ఎండి ఉస్మాన్ పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### సూపరింటెండెంట్ కు వినతి పత్రం ఇచ్చిన కాంట్రాక్ట్ ఉద్యోగులు



**పరకాల, జూలై 09,(ప్రజా జ్యోతి):** కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని బుధవారం పరకాల ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ గౌతమ్ చౌహాన్ కు కాంట్రాక్ట్ ఉద్యోగులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రేడియో గ్రాఫర్ రాచమల్ల కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో పాల్గొనాలని మెడికల్, హెల్త్ ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరూ బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేశామని తెలిపారు. ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగస్తులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26000 చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణుమూర్తి, సునంద, విజయలక్ష్మి, కరుణాకర్, రమేష్, నాగమణి, పద్మ, కవిత, సంధ్యారాణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా పరకాలలో కార్మికుల ర్యాలీ






**పరకాల, జూలై 09,(ప్రజా జ్యోతి):**
కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి డిమాండ్ చేశారు.గురువారం పరకాల పట్టణంలోని దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మె సందర్భంగా కార్మికులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కనీస వేతనం నెలకు 26,000 చెల్లించాలనీ,కాంట్రాక్ట్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి,అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలనీ,ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం రూ.9000 చెల్లించాలి. వ్యవసాయ కార్మికులతో సహ అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. గిగ్ వర్కర్లు, మత్స్యకారులు, గృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు, దుకాణదారులు, మోటారు కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం, క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్, కార్మిక సంఘాల నాయకులు ఐ ఎన్ టి యు సి మున్సిపాలిటీ పరకాల పట్టణ అధ్యక్షులు బొచ్చు ఐలయ్య, ఉపాధ్యక్షులు మంద మహేష్ కార్యదర్శి పసుల సారయ్య, గుర్రం సరోజన, హమాలి సంఘం అధ్యక్షులు ఆదాం, బొచ్చు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నడికుడ మండల నూతన తహసిల్దార్‌గా రాణి



**పరకాల జూలై 9 (ప్రజా జ్యోతి) :**
నడి కూడ మండల తహసిల్దార్ గా బాధ్యతలు చేపడుతున్న రవీందర్ రెడ్డి హనుమకొండ తహసిల్దార్ కార్యాలయానికి బదిలీ కాగా కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట తహసీల్దార్ గా బాధ్యతలు చేపడుతున్న రాణి హనుమకొండ జిల్లా నడికుడ మండల తహసిల్దార్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. వారి ఆదేశాల మేరకు బుధవారం నూతన తహసిల్దార్ గా రాణి బాధ్యతలు చేపట్టడం జరిగింది నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రాణి ని డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ. రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు మండల సర్వేయర్ లక్ష్మీ ప్రసన్న .కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 1 కోటి 37 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

## ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశాల వారిగా అమలు చేస్తాం.. పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 9:**
పెద్దపల్లి మండలం చీకురాయి, బోజన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో బుధవారం రోజున సీసీ రోడ్లు,డ్రైనేజీలు మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ భవనం శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన తదుపరి పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పలు అభివృద్ధి పనులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రారంభించారు.అనంతరం హనుమంతునిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని అలాగే సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణాలు చెప్పట్టడం జరుగుతుందాని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కలిపించే విధంగా ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు.. తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందాని అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.

## తహశీల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన దేవస్థానం చైర్మన్



**ఇల్లందకుంట,జూలై09( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట నూతన తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన దాసరి రాజమల్లు ని గురువారం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేసి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్ కోర్డినేటర్ గాదె గుణసాగర్, దేవస్థానం ధర్మకర్త గొడిశాల పరమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

**కొనరావుపేట: జూలై.9(ప్రజా జ్యోతి):**
ఈనెల 10న ఉదయం 10 గంటలకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రాజన్న సిరిసిల్ల సమక్షంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎల్లారెడ్డిపేట నందు వివిధ కేసుల్లో పట్టుబడిన (7) వాహనాలను బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఆసక్తి గలవారు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎల్లారెడ్డిపేట నందు హాజరై వేలంపాటలో పాల్గొనాలని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

## కార్మికుల సమ్మెకు మద్దతుగా టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు




**జమ్మికుంట, జూలై09( ప్రజాజ్యోతి ):**
దేశవ్యాప్తంగా బుధవారం జమ్మికుంట పట్టణంలో జరిగిన జాతీయ కార్మిక సంఘాల సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతుగా సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సొడమల్ల యోహాన్, ఏ బాసి. సంపత్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలతో కార్మికులకు ఏ విధంగా నష్టం వాటిల్లుతుందో అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా 44 కార్మిక చట్టం ప్రకారం అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే జర్నలిస్టులకు ఉన్నటువంటి రైల్వే పాస్ లను రద్దుచేసి ఇప్పటివరకు పునరుద్ధరించలేదని , రైల్వే పాస్ లను వెంటనే ప్రారంభించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి. సంతోష్, జిల్లా నాయకులు ఎండి ఖాజా ఖాన్, వలిపిరెడ్డి శ్రీనివాస్,కందుకూరి రాజు, అంబాల శ్రీరామ్, పెద్ది సంతోష్, ఖండెం .వంశీకృష్ణ, బదుగు రవికుమార్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట నూతన తహశీల్దార్ గా రాజమల్లు బాధ్యతల స్వీకరణ



**ఇల్లందకుంట,జూలై09( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట నూతన తహశీల్దార్ గా రాజమల్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. తహశీల్దార్ రాజమల్లు మాట్లాడుతూ... భూభారతి, ఇతర సర్టిఫికెట్లు, వివిధ అవసరాల కోసం వచ్చేవారు నేరుగా తనను కలవొచ్చని చెప్పారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.